RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 18 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 402 | పేజీలు : 8 | వెల : 4/-

*Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda* Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551




## న్యాయం కోసం నిలబడండి

- విద్యార్థులకు సీజేఐ సూర్యకాంత్ సూచన
- న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు న్యాయం కోసం నిలబడాలి
- రాజ్యాంగ విలువలను కాపాడాలని
- భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ సూచన
- వృత్తిలో నిజాయతీగా ఉంటూ, ఇతరుల సమస్యలను అర్థం చేసుకోవాలి

# విద్యుత్ డిమాండ్‌పై ప్రత్యేక దృష్టి

- నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో చైతన్యం కల్పించండి!
- యువ కళాకారులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు..
- ఎల్‌నినో ప్రభావంతో అక్టోబర్‌లోనే పెరిగిన విద్యుత్ డిమాండ్
- నీరు, విద్యుత్ పొదుపుపై సినీ ప్రముఖులు ప్రచారం చేయాలి
- యువ ఫిల్మ్ మేకర్స్‌కు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికల ప్రదానం
- ప్రతిభ ఉంటే యువతను ఆపలేరు: ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు

ప్రజల్లోకి బలమైన సందేశం తీసుకెళ్లాలి



హైదరాబాద్

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు యువ కళాకారులు ముందుకు రావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాజంలో ప్రజలకు చేరువయ్యేలా సందేశాలను అందించడంలో సినీ పరిశ్రమకు, యువ దర్శకులకు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు విశేషమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వాతావరణ మార్పుల - మిగతా3లో




## ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు

- ఎల్‌నినో తెచ్చిన ముప్పు
- ఫిబ్రవరిలోనే వేసవి ప్రారంభం!
- ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ నివేదిక వెల్లడి
- 1901 తర్వాత అత్యంత వేడినెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది.
- ఎల్‌నినో ప్రభావంతో ముందుగానే వేసవి ప్రారంభం

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయన నివేదిక వెల్లడించింది. అలాగే 1901 తర్వాత అత్యంత వేడి నెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది. ఎల్‌నినో ప్రభావంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు తలెత్తుతాయని క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ నివేదించింది. 1950 తర్వాత భారతదేశానికి ప్రస్తుత ఎల్‌నినో అత్యంత తీవ్రమైన ముప్పుగా పరిణమించిందని, ఇప్పటికే వర్షపాత - మిగతా3లో



## సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

- సీఆర్పీఎఫ్‌లో లాన్స్ నాయక్, నాయక్ ర్యాంకుల పునరుద్ధరణకు యోచన
- జవాన్ల పదోన్నతుల్లో జాప్యాన్ని తగ్గించేందుకు కీలక ప్రతిపాదన
- దాదాపు 30 ఏళ్ల క్రితం రద్దయిన ర్యాంకులను మళ్లీ తెచ్చేందుకు కసరత్తు
- త్వరలో దళంలో చేరనున్న అగ్నివీరులకు లబ్ధి చేకూర్చే అవకాశం
- దేశవ్యాప్తంగా సైనిక్ సమ్మేళన్ల ద్వారా అభిప్రాయ సేకరణకు ఆదేశం

## యూపీ, ఉత్తరాఖండ్‌లో బీజేపీ వ్యూహం

- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామికే మళ్లీ పగ్గాలు!
- యూపీ, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నాయకత్వంపై స్పష్టత
- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి సారథ్యంలోనే బరిలోకి
- నాయకత్వ మార్పు ఉంటుందన్న ఊహాగానాలకు చెక్ పెట్టిన అధిష్ఠానం
- లోక్‌సభ ఫలితాల తర్వాత యూపీ నాయకత్వంపై ప్రత్యేక దృష్టి
- త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం



## హనుమకొండలో ఐటీ టవర్స్



- శుభవార్త చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు
- హనుమకొండ ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు శుభవార్త
- హన్మకొండలో ఐటీ టవర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన
- తాజాగా హనుమకొండలో మంత్రి పర్యటించారు
- ఈ సందర్భంగా టీ స్టాల్ దగ్గర టీ తాగుతూ యువకులతో ముచ్చట

హైదరాబాద్

ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించడంతో పాటు మత్తుకు దూరంగా ఉండాలని పిలుపునిస్తూ హనుమకొండలో నిర్వహించిన మారథాన్‌లో ఓరుగల్లు ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. నాయిని విశాల్ ట్రస్ట్ చైర్మన్ మీూూ నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ మారథాన్‌లో మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు. యువతతో కలిసి రన్నింగ్‌లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు.. బాలసముద్రంలో ఓ టీస్టాల్ వద్ద ఆగి సరదాగా గడిపారు. టీ తాగుతూ సెల్ఫీలు దిగి సందడి చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు - మిగతా3లో



## బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత

- బలూచిస్థాన్‌లో 20 మంది పోలీస్ రిక్రూట్‌లను అపహరించిన సాయుధులు
- ఇది బలోచ్ వేర్పాటువాదుల పనేనని అనుమానం
- రాష్ట్రంలో బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాలపై తీవ్ర ఆరోపణలు
- పాక్ భద్రతా బలగాల ఆధీనంలో పలువురు టీచర్ల మృతి చెందినట్లు ఆరోపణలు
- మస్తుంగ్ జిల్లాలో గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పాక్ సైన్యం

# బ్యారేజీల మరమ్మతుపై తర్జనభర్జన!

- కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు
- పాత గుత్తేదారులకే ఇవ్వాలా?
- కొత్త టెండర్‌ని పిలవాలా?
- కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల అంశంలో అధికారులు తర్జనభర్జనలు
- తొలుత రూ.2500 కోట్ల ఖర్చువతుందని తొలుత అంచనా
- అయితే ఇంకా ఎక్కువే వ్యయమయ్యే అవకాశముందని ప్రస్తుతం భావిస్తున్నారు



హైదరాబాద్

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతుల పనులు పాత గుత్తేదారులకే ఇవ్వాలా? లేక టెండర్ ప్రక్రియ ద్వారా అప్పగించాలా? అన్నదానిపై నీటిపారుదల శాఖ తర్జనభర్జనలు పడుతోంది. ఓ వైపు పాత గుత్తేదారులతో చర్చలు జరుపుతున్నా, మరోవైపు మంత్రివర్గం ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందో అన్న ఆందోళనలో ఉంది. మేడిగడ్డ పునరుద్ధరణతో సహా మూడు బ్యారేజీల మరమ్మతులకు సుమారు రూ.2500 కోట్లు వ్యయమయ్యే అవకాశం ఉందని మొదట తాత్కాలికంగా అంచనా వేసినా, తాజాగా ఇంకా ఎక్కువ కావొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రాజెక్టు మరమ్మతులకు సంబంధించి డిజైన్లు, డ్రాయింగ్స్ పూర్తయితే కానీ అంచనాలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. తాజా ధరలతో అంచనాలు తయారు చేయాల్సి ఉంది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణ అంచనా ఖర్చులో 50-60 శాతానికి పైగా ఖర్చయ్యే పునరుద్ధరణ పనులను టెండర్? లేకుండా నామినేషన్?పై ఇస్తే వచ్చే సమస్యలను కూడా నీటిపారుదల శాఖ పరిశీలిస్తోంది. పైగా సిఫార్సుల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్న, ప్రభుత్వంపై కోర్టుకెళ్లిన వారికి ఇస్తే ఏమైనా ఇబ్బందులు వస్తాయా అని కూడా - మిగతా3లో



## ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

- హైదరాబాద్‌లోనూ ఈడీ మెరుపుదాడులు...
- హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు
- అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు
- దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు
- షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి
- కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ

మహాన్ న్యూస్

# గత బీఆర్ఎస్ పాలనలో ఎదురుచూపులు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టాలు!

**దుబ్బాకలో పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు కాంగ్రెస్ కృషి**

**మాట ఇచ్చాం.. నిలబెట్టుకుంటున్నాం: కాంగ్రెస్ నాయకులు**

**మహాన్ న్యూస్, దుబ్బాక, అక్టోబరు 17:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూసిన దుబ్బాక పట్టణ పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊరట లభించిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సహకారం, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు 2బీహెచ్‌కే ఇళ్ల పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. దుబ్బాక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్, 15వ వార్డు కౌన్సిలర్ అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్, 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్, 20వ వార్డు కౌన్సిలర్ ఐరేని అఖిల సాయి తేజ గౌడ్, దుబ్బాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్, కడవేరుగు గోపి పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. పేదల సంక్షేమమే లక్ష్యం ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం అమలులో పేదలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అర్హులందరికీ న్యాయం జరిగేలా కృషి ఇప్పటికీ పట్టాలు అందని లబ్ధిదారులు అధైర్యపడవద్దని కాంగ్రెస్ నాయకులు భరోసా ఇచ్చారు. వారి వివరాలను పరిశీలించి, విచారణ అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి



చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు సొంతింటి భరోసా కల్పించడం, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం తమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో పట్టాలు అందుకున్న లబ్ధిదారులకు తమ సొంతింటిపై భరోసా మరింత పెరిగిందని నాయకులు తెలిపారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు....



**మహాన్ న్యూస సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ :17** పటాన్చెరు పట్టణంలోని జె.పి. కాలనీలో బ్రహ్మంగారి దేవాలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శ్రీ బ్రహ్మంగారి కల్యాణోత్సవం కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం శాంతినగర్, రామేశ్వరం బండ, ఇంద్రేశం నవీన్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో 26వసారి నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమ మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలతో మమేకమైన మాద్రి పృథ్వీరాజ్ గారు.

## జిఎస్ మేల్కోటే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ కర్నాటి మనోహర్



జిఎస్ మేల్కోటే గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 17 అక్టోబర్ 1901 రోజున జి ఎస్ మేల్కోటే స్వాతంత్ర సమరయోధుడు వైద్యులు మరియు పరిపాలన అధ్యక్షుడు జిఎస్ మేలుకోటేగా ప్రసిద్ధి చెందిన గోపాలయ్య సుబ్బు కృష్ణ మేల్కోటి సుప్రసిద్ధ స్వాతంత్ర సమరయోధులు వైద్యులు పరిపాలన అధ్యక్షులు ఇతను సుబ్బలక్ష్మి దంపతులకు ఒడిస్సా రాష్ట్రంలోని బరంపురం 17 అక్టోబర్ 1901 రోజున విజయదశమి రోజున జన్మించినాడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎంఎస్ పరీక్షలు 1927లో మొదటి తరగతిలో మొదటి వారుగా ఉత్తీర్ బంగారు పతకం అందుకున్నాడు దేశీయ వైద్య విధానాన్ని యోగాసనాల ప్రభావాన్ని జోడించి ఉత్తమ వైద్యుడిగా ఖ్యాతి పొందినాడు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్యక్షులుగా పనిచేసినాడు ఇతను పతాంజలి యోగ పరిశోధన కేంద్రాన్ని స్థాపించినాడు జన్మస్థలము 17 అక్టోబర్ 1901 ఒడిశా రాష్ట్రంలోని బరంపురాలు జన్మించినాడు మరణము 10 మార్చ్ 1982న ఇతర పేర్లు జి ఎస్ మేలుకోటే వృత్తి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్యక్షులు హైదరాబాద్ లోని ఐఎన్టియుసి శాఖకు అధ్యక్షులు ప్రసిద్ధి స్వాతంత్ర సమరయోధుడు వైద్యులు పదవి పేర్లు పార్లమెంటు సభ్యులు హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గం పదవీకాలం 1962 నుండి 1977 వరకు మొత్తం హిందూ భార్య విమల భాయ్ తండ్రి సుబ్బు కృష్ణ కితను స్రముఖ స్వాతంత్ర సమరయోధులు 1916లో స్వదేశీ ఉద్యమంలో మొదటిసారిగా పాల్గొన్నారు తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం వద్ద కర్ణాటక రాష్ట్రంలోనూ తయారు చేసి పోలీసులచే నిర్బంధితులై హింసలకు గురి అయ్యాడు కరాచీ కాంగ్రెస్ లో హైదరాబాద్ ప్రతినిధిగా 1931లో పాల్గొన్నారు స్టేట్ కాంగ్రెస్ సభ్యులు ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు 1947 ఆగస్టు 15న జాతీయ స్వాతంత్ర సందర్భంగా భారత జాతీయ పతాకాన్ని హైదరాబాద్లో ఎగురవేయుటకు ప్రయత్నించి నిజాం ప్రభుత్వ చేత జైల్లో నిర్వహించబడ్డారు పోలీస్ చర్యల అనంతరం విడుదల అయ్యాడు స్వతంత్ర భారతదేశంలో ఇతను ఎన్నో బాధ్యత పదవులు నిర్వహించినాడు హైదరాబాద్ శాసనసభలో 1952 నుండి 1956 వరకు సభ్యులై మొదట ప్రజా పనుల శాఖలో తరువాత హార్దిక శాఖలో మంత్రి పదవి నిర్వహించినాడు ఇతను ముషీరాబాద్ నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికైనడు 1957లో రాయచూర్ లోక్ సభ నియోజకవర్గం నుండి తొలిసారిగా పార్లమెంటు ఎన్నికయ్యారు 1962 నుండి 1977 వరకు భారత పార్లమెంటు సభ్యుడుగా హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గ నుండి ఎన్నికయ్యారు భారత ప్రభుత్వ ప్రతినిధిగా ఆగ్నేయాసియా ప్రాంతీయ ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ మహాసభ కామన్వెల్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ లలో పాల్గొన్నాడు హైదరాబాద్లోని ఐఎన్టీయూసీ శాఖకు అధ్యక్షులుగా కొంతకాలం పనిచేశాడు ఇతను భార్య విములవాయి కూడా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నది వీరు మాతృభాష కన్నడం అయినా మీరు ఆంధ్రదేశానికి చేసిన సేవ గణనీయం ఇతను 1982 మార్చి 10వ తేదీన మరణించినాడు ఈరోజు జిఎస్ మేల్ కోటి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కత్తి కార్తిక గౌడ్



**మహాన్ న్యూస్, దుబ్బాక, అక్టోబరు 17:** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రెడ్డి సంఘం యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కత్తి కార్తిక గౌడ్ ఉత్సవ మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న అన్నవరం దేవేందర్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న అన్నవరం దేవేందర్ గారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం అన్నవరం దేవేందర్ కవి రచయిత కాలమిస్ట్ 20 ఐదేళ్లుగా నిరంతరం తెలంగాణ తెలుగు పదాలతో కవిత్వం రాస్తున్నారు ఇప్పటికీ 12 కవితా సంపుటాలు రెండు వ్యాస సంకనాలు వెలువడించినాడు వీరు 1986 ప్రాంతంలో వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు ఇప్పటి కవిత్వంతో పాటు పలు పత్రికలలో కాలం రాస్తున్నారు మన తెలంగాణ పత్రికలో ఊరి దస్తూరి కాలం చాలా విశిష్టమైనది మీ తెలంగాణ సంస్కృతి చిత్రగణగా పుస్తకంగా వెలువడింది అన్నవరం కవిత్వం ఆంగ్లంలో కూడా వెలువడింది తెలంగాణ భాషకు సాహిత్యం గౌరవం తెచ్చిన వాళ్ళ అన్నవరం ముందుంటారు జననము దేవేందర్ 17 అక్టోబర్ 1962 రోజున ప్రస్తుత వయస్సు 64 సంవత్సరంలో పోతారం గ్రామం హుస్నాబాద్ మండలం సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్రం నివాస ప్రాంతం కరీంనగర్ తెలంగాణ వృత్తి కవి మతం హిందు భార్య రాజేశ్వరి పిల్లలు స్వాతి గౌతమ్ తండ్రి దశరథం తల్లి కేదారమ్మ అన్నవరం దేవేందర్ కు 2025 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక దాశరథి సాహితీ పురస్కారంను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది రవీంద్ర భారతిలో 2025 జూన్ 22న దాశరథి శత జయంతి ఉత్సవం సభలో మంత్రులు జూపల్లి కృష్ణారావు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా దాశరథి సాహిత పురస్కారాన్ని తో పాటు పదివేల116 రూపాయలు నగదును అందుకున్నారు జననము అన్నవరం దేవేందర్ కేదారమ్మ దశరథం దంపతులకు 17 అక్టోబర్ 1962 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం గ్రామంలో జన్మించినాడు దశరథం ఉపాధ్యాయుడుగా పని చేసినాడు ప్రస్తుత నివాసం వృత్తి ఉద్యోగం పంచాయతీరాజ్ శాఖ జిల్లా ప్రజా పరిషత్ కరీంనగర్లో చాలా కాలం పని చేసినాడు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ప్రజా పరిషత్ లో సూపరిండెంట్ గా పని చేసినాడు అక్టోబర్ 31 20-20 రోజున ఉద్యోగ విరమణ చేసినాడు వివాహము ఏదునూరి రాజేశ్వర్ గారితో వివాహం జరిగింది ఈవిడ ఉపాధ్యాయురాలు ఒక కొట్టు స్వాతి కుమారుడు గౌతమ్ ఉన్నారు ఈరోజు అన్నవరం దేవేందర్ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్ణాటక అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్ణాటక మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు శ్రీ కర్నాటి అలుపెరుగనియోధులు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ- నిర్మలా జగ్గారెడ్డిలి





**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 17** సదాశివపేట, సంగారెడ్డి కలెక్టరేట్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో అన్ని శాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మల చుట్టూ వలయంగా ఏర్పడి ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన బతుకమ్మ పాటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని చేకూర్చాయి. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంగీత,ఐవీఎూ లలితా దేవి, కలెక్టరేట్ లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు సదాశివపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సదాశివపేట లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లోనూ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతిని పూజించే అరుదైన పూల పండుగ బతుకమ్మ తెలంగాణకు ప్రత్యేకమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఈ పండుగ చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుకా చిరు, కౌన్సిలర్ లు, ఉద్యోగులు పాల్గొన్నారు

## భాస్కర్ బువ్వ బాకలే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




భాస్కర్ రఘునాథ్ బకాలి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 17 అక్టోబర్ 1869 రోజున మరణము , 8 ఏప్రిల్ 1922 భాస్కరరావు లేదా భాస్కర్ బువ్వ లేదా భాస్కర్ బువా అని కూడా పిలుస్తారు ఒక హిందుస్తానీ శాస్త్రీయ గాయకుడు స్వరకర్త మరియు ఉపాధ్యాయుడు పుట్టింది 17 అక్టోబర్ 1869 రోజున భాస్కర్ రఘునాథ్ బకాలే, 8 మరణము ఏప్రిల్ 1922 వయసు 52 సంవత్సరం శైలి హిందుస్థాని శాస్త్రీయ సంగీతం వృత్తులు హిందుస్తానీ శాస్త్రీయ గాయని స్వరకర్త ఉపాధ్యాయులు విద్య భాస్కర్ బకాలి భారతదేశం లోని గుజరాత్ రాష్ట్రంలోని కట్టర్ అని గ్రామంలో ఒక కరహాడే బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు ఆయన ప్రాథమిక శిక్షణను వడోదరలోని విష్ణు బువ్వ పింగళి వద్ద ధృక్ మరియు కీర్తనలు పొందాడు వడోదర రాజకుటుంబం తమ ఆస్థాన సంగీత విద్వాసుడు మౌలా భక్షా నడిపి పాఠశాలలో సంగీత పాఠాలను ఏర్పాటు చేసింది ఆ తర్వాత ఆయన అన్నా సాహెబ్ కిర్లోస్కర్ యొక్క సంగీత నాటక బృందమైన కేరళలో బాలా నటుడిగా చేరినాడు అక్కడ ఆయన ఇండోర్ ఆస్థానంలో పనిచేసే కిరాణాకు చెందిన రుద్రవీణ ప్రదర్శకుడు బందే అలీ ఖాన్ తో ండా బంధన్ వేడుకలు పాల్గొన్నారు గ్వాలియర్ ఘరానాకు చెందిన ఫైల్స్ మొహమ్మద్ ఖాన్ 1886 నుండి 1897 మధ్య వడోదరలో ఆయనకు బోధించినాడు ఆ తరువాత జైపూర్ మరియు మైసూర్ ఆస్థాన సంగీత విద్వాసుడు విలాయద్ హుస్సేన్ ఖాన్ తండ్రి అయిన అగ్ర ఘరానాకు చెందిన నత్తన్ ఖాన్ వద్ద మరింత శిక్షణ పొందమని సిఫార్సు చేసినాడు మొత్తం ఖాన్ మరణించే వరకు ఈ శిక్షణ మైసూర్ మరియు ధార్వాడలలో కొనసాగింది 1899లో నత్తన్ ఖాన్ జైపూర్ అత్తరు, ఘరానా వ్యవస్థాపకుడు మరియు కొలహపూర్ ఆస్థాన సంగీత కారుడైన వద్ద మరింత శిక్షణ పొందాలని సిఫార్సు చేసినాడు 1901 నుండి సోదరుడు హైదర్ ఖాన్ మరియు అతని మేనల్లుడు నతన్ ఖాన్ వద్ద శిక్షణ పొందినాడు మరణించే వరకు అల్లాడియా ఖాన్ వద్ద అతని శిక్షణ నిరంతరాయంగా కొనసాగింది జ్ఞాపకాలతో భావోద్వేద దానికి గురైన అల్లాడీయా ఖాన్ షేక్ విటల్ దాస్ నివాసంలో తన 1922 ముంబై సంగీత కచేరిని హఠాత్తుగా మరణించినాడు ఆ కచేరి సేతు విట్టల్దాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబడింది మహారాజ్ మీ రాజరాజ్ దేవా స్వరాజ్ మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు అబ్దుల్ కరీం ఖాన్ ఇలాగే చెందిన హద్దు ఖాన్ చిన్న కుమారుడైన రహమత్ ఖాన్ 1856 నుండి 1922 శైలిచే ప్రభావితుడయ్యాడని దిలీప్ చంద్రబోయేది పేర్కొన్నాడు ఈరోజు భాస్కర్ రఘునాథ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ సంఘ బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# షోహేబుల్లాఖాన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

షోయబుల్లా ఖాన్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శు భాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 17 అక్టోబర్ 1920 రోజున మరణము 22 ఆగస్టు 1948 రోజున తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బాహ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడు నిర్భయ జర్నలిస్టు మత దుహంకారానికి వ్యతిరేకి ల్లా ఖాన్ 17 అక్టోబర్ 19 20 రోజున శుభవేళ ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్రంలో జన్మించినాడు మరణము 25 సంవత్సరములు మరణ స్థలం హైదరాబాద్ వృత్తి పాత్రికేయుడు జాతీయత భారతీయుడు విషయం ఉద్యమాలు జననము 17 అక్టోబర్ 19 రోజున ఖమ్మం జిల్లా సుబ్ర వీడు లో జన్మించినాడు తండ్రి హబీబుల్లా ఖాన్ నిజాం ప్రభుత్వంలో రైల్వేలో పని చేసినారు తల్లి లాయా హున్నిసా బేగం శోభయబుల్లాఖాన్ వీరికి ఏకైక సంతానం వీరి కుటుంబం ఉత్తరప్రదేశ్ నుండి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడినారు భార్య అజ్మనూల్య స బేగం వీరికి ఇద్దరు కుమార్తెలు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బిఎస్ జర్నలిజం డిగ్రీ చేశాడు ముంబైలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా పాస్ అయ్యాడు తన కుమారునితో మహాత్ముని పోలికలు ఉన్నాయని చోయబుల్లా తండ్రి మురిసిపోయేవాడు ఈ కారణం చేతనే చోయవును అతను షోయబుల్లా గాంధీ అని ముద్దుగా పిలుచుకునే వాడు గాంధీ లాగానే జోహార్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంతో నిబద్ధత గుండితనాన్ని ప్రదర్శించినాడు ప్రోగ్రెసివ్ మూమెంట్లో పాల్గొన్నారు విశాల భావాలు కలవాడు మరణము ఇమ్రోజ్ పత్రిక ద్వారా నిరంకుష నిజాం పాలనను వ్యతిరేకంగా రాసినందుకు నిజాం వ్యతిరేక ప్రజా పోరాటాలను బలపరిచినందుకు మత దృహంకారకలు 22 ఆగస్టు 1948 రోజున రజాక్ పత్రిక కార్యాలయం నుండి ఇంటికి వెళుతున్న సమయంలో అతి క్రూరంగా కాల్చి చంపినారు ఏ చేతులతో నైతే నిజమును వ్యతిరేకించాడు ఆ చేయి అంటే కుడి చెయ్యి నీ నరికి వేశారు మృతి జీవితం షోయబుల్లాఖాన్ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నాక జీవితాంత పత్రిక వృత్తిలో గడిపినారు ఖాన్ రచన జీవితం తాజ్వి పత్రికలో ప్రారంభమైంది నిజం నిరంకుశ వ్యతిరేకిస్తూ కాసిం రాజ్మీ దురాగతాల్ని ఖండిస్తూ విశ్లేషణాత్మక కథనాలు రచించినాడు అటువంటి రచనల్ని ప్రచురిస్తున్నందుకు నిజాం ప్రభుత్వం తాజ్వి పత్రికను నిషేధించింది ఆ సమయంలోనే ప్రసిద్ధ కాంగ్రెస్ నాయకుడు మందు మూల నరసింహారావు సంపాదకత్వంలో వెలువడుతున్న అమృత్ పత్రికలో ఉపసంపాదకరంగా బాధ్యతలు చేపట్టినారు పత్రిక కూడా నిజాం నేరం కృషత్వానికి విధానపరంగా విభేదించింది అప్పటికే ముమ్మరంగా తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతుంది ఈ సందర్భంలో రైతు పత్రికలో నిజాం ప్రభుత్వ అమలు చేస్తున్న ధమనకాండ ప్రజా ఉద్యమాన్ని అణిచివేసేందుకు రజనీని కృషి కలుపుతున్న పద్ధతులను వ్యతిరేకిస్తూ రచనలు చేశారు ఆ పత్రికను కూడా నిజాం ప్రభుత్వ నిషేధించింది పత్రికను స్థాపించినాడు ఆ పత్రికకు సంపాదకత్వ భాగ్యాలతో షోయబుల్లా స్వీకరించినాడు రాజకీయ స్థితిగతులు అప్పటికే వేడెక్కాయి పాకిస్తాన్ కు కొట్లాది రూపాయలు ఘన సహాయం చేయడం వంటి చర్యలు నియామ రాజ్యంలోని ప్రజలతో దాదాపుగా యుద్ధం చేస్తూ కాసిం రాజ్వి పరిస్థితుల్ని మార్చేశాడు ఈ నేపథ్యంలో హైదరాబాద్ రాజ్యానికి చెందిన ఏడుగురు ముస్లిం పెద్దలు ఒక పత్రాన్ని తయారు చేశారు నిజాం రాజుకి అతను ప్రజలకి హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్ లో రాజ్యాన్ని విలీనం చేయడమే సరైన నిర్ణయం అని ఆ పత్రం సారాంశం ఈ పత్రాన్ని అమ్రోజ్ పత్రికలో ఖాన్ ప్రచురించినాడు ఈ ప్రకటన అంశాన్ని భారత ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో ఉపయోగించుకుంటుందనేమో నిజాం భయ పడ్డాడు ఈ పరిణామాలే చివరకు అతను దారుణ హత్యకు గురయ్యాడు బూరుగుల రామకృష్ణారావు కథనం ప్రకారం శోయబుల్లాఖాన్ హత్య జరిగే నాటికి అతనికి రెండు సంవత్సరాల కూతురు భార్య నిండుచూలాలు షోయబ్ చనిపోయాక ఆ కుటుంబాన్ని ఎవరు పెద్దగా పట్టించుకోలేదు పునాదులు కోల్పోయిన ఆ కుటుంబం ఉత్తర్ ప్రదేశ్ లోని ఖాయం గంజుకు వలస వెళ్లింది నాలుగేళ్ల పాటు వాళ్ళ దగ్గర వీళ్ల దగ్గర ఆర్థిక సాయం పొంది తర్వాత అతను కూడా కోడలు దగ్గరికి వెళ్లిపోయాడు కాంగ్రెస్ నాయకులు బంధువుల నర్సింగరావు బావ అయిన బూర్గుల రామకృష్ణారావు తమ తరపున నిజాం దౌర్జన్యాలను ఎండగట్టి ఒక పత్రిక ఉండాలని ఆరాటపడుతున్నాడు షోయబుల్లాఖాన్ బురుగల సహాయంతో నగలు నత్రా అమ్మి ఎం రోజును స్థాపించినాడు పురుగుల రామకృష్ణారావు ఇంట్లో ఆఫీసు ఉండేది ఉర్దూలో ఇమ్రోజ అంటే ఈరోజు అతను దేనినైనా గుడ్డిగా నమ్మేవాడు కాదు చాలా తార్కిక దృష్టి అందుకే సోవియాట్ యూనియన్ లో స్టాలిన్ నియంతృత్వానికి వ్యతిరేకంగా కూడా మాట్లాడేవాడు ప్రజాస్వామ్యం లేని సోషల్యం ఎందుకని వాదించేవాడు ఎం.ఎన్ రాయ్ రాడికల్ హ్యూమినిస్ట్ పత్రికను తెప్పించుకునే వాడు అతను రాతలు చాలా సీరియస్ ఏ కానీ మనిషి మాత్రం సరదాగా ఎప్పుడు నవ్వుతూ ఉండేవాడు కూడా అనవసర ఘర్షణలకు దిగేవాడు కాదు చర్చలు కూడా నెమ్మదిగా నిలకడగా చేసేవాడు జరదా పాన్ సిగరెట్ అతను అలవాట్లు స్వయబుల్లాఖాన్ మంచి పెయింటర్ పెయింటింగ్ అంటే చాలా ఇష్టం ప్రవీణ్ ఉదానా ఠాగూర్ది పెద్ద పుట్రైట్ గీశాడు ఇంగ్లీష్ సాహిత్య ప్రాణం పెట్టేవాడు ఏ మూల నిజం ఆగడాలు చెల్లిదేవుతున్న ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్న వాటి గురించి నిర్భయంగా రాసేవాడు హైదరాబాద్ ఇండియా విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు నిజాం కు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించేవాడు నిజాం నుండి తనానికి రజాకాలరావు ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద




ముస్లిం కుటుంబాలు యువకులేనని ఎన్నోసార్లు ఆవేదన చెందిన హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడం అనేది లక్ష్యం దానికోసం నడిరోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టినాడు అలాంటి త్యాగమూర్తి మనమిచ్చిన గౌరవం మలకపేటలో అతను పేరు మీద ఒక గదిలో లైబ్రరీ చుట్టు చిన్న పార్కు ఇంతే చూద్దామంటే అతను విగ్రహం లేదు తర్వాత తరాలు తెలుసుకోవడానికి చరిత్ర లేదు ఎంత విచిత్రం పాత్రికేయ వృత్తికే వన్నెతెచ్చిన నిజాయితీపరుడు ఇవాళ ఎంత మందికి తెలుసు అతను అంటే ఇంత నిర్లక్ష్యమా నిజమే ఎంత లక్ష్యం సయ్యద్ నశీర్ అహమద్ కథనం బానిస బంధాల నుండి విముక్తి కోసం సాగిన ప్రపంచ ప్రజా పోరాటాల చరిత్రలో అన్ని వర్గాల ప్రజానీకంతో పాటు కలం యోధులైన పాత్రికేయులు సంపాదకులు మౌల్వి మహమ్మద్ భాకర్ అరుదైన త్యాగంతో 1957లో చరిత్ర సృష్టించినారు చిరస్మీయుడైన మహమ్మద్ బాకర్ మార్గంలో స్వేచ్ఛ స్వతంత్రం కోసం అక్షరాలను ఆయుదంగా చేసుకుని చివరి శ్వాస వరకు పోరాడిన హైదరాబాద్ యోధుడు షోయబుల్లా ఖాన్ ఈరోజు షోయబుల్లా ఖాన్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# గోవింద్ పురుషోత్తం దేశ్ పాండే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

గోవింద్ పురుషోత్తం దేశ్ పాండే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 2 ఆగస్టు 1938 రోజున మరణము 16 అక్టోబర్ 2013 జిపిడి లేదా గోపుగా ప్రసిద్ధి చెందినవారు ఒక మరాఠీ నాటక రచయిత మరియు ఆధునిక భారతీయ నాటక రంగం చైనా అధ్యయనాలు సంస్కృతం మరియు మరాఠీ భాషలలో పండితులు అలాగే చరిత్ర రాజకీయాలు మరియు విదేశాంగ విధానంలో విద్యావేత్త కూడా ఆయన న్యూఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని తూర్పు వాసియ అధ్యనాల కేంద్రంలో చేనే అధ్యయనాల ప్రొఫెసర్ గా పని చేసినారు అక్కడ ఆయన 305 సంవత్సరాలు బోధించినాడు ఆయన మరాఠీ నాటక రంగంలో రాజకీయ నాటకాలలో మార్గదర్శకుడు అయ్యాడు మరియు ఉధ్వస్థ ధర్మశాల 1973 అందరు యాత్ర 1987 సత్యశోధక్ 1994 మరియు రాస్తే 1996 వంటి విశిష్ట రచనలు చేసినాడు వీటిలో కొన్ని హిందీ మరియు ఆంగ్లంలోకి అనువదించబడ్డాయి ఇవి 1970లో భారతీయ నాటక రంగంలో ఆధునిక వాద ఉద్యమాన్ని తీర్చిదిద్దడంలో సహాయపడ్డాయి అతను డైలెక్టిక్ ఆఫ్ డిఫీట్ ది ప్రాబ్లమ్స్ ఆఫ్ కల్చర్ ఇన్ పోస్ట్ కాలోనియల్ ఇండియా 2006 ది వరల్డ్ ఆఫ్ ఐడియాస్ ఇన్ మోడ్రన్ మరాఠీ పూలే వినోబా సవాస్కర్ 2009 మరియు టాకింగ్ ది పొలిటికల్ కల్చర్ లల్లి అండ్ అదర్స్ ఏసీస్ 2009 అనే పుస్తకాలు రచయిత గోవింద్ పురుషోత్తం తీసుకోండి పుట్టింది, 2 ఆగస్టు 1938 నాసిక్ మహారాష్ట్ర భారత దేశంలో పుట్టినాడు మరణము 16 అక్టోబర్ 2013 పూణే మహారాష్ట్ర భారతదేశం విద్య మహారాజా సాయాజీ రావు వెనివర్సిటీ ఆఫ్ బరోడా జోహార్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ వృత్తులు నాటక రచయిత విద్యాసంబంధమైన బంధువులు దేశ్ పాండే సుభాష్ కులకర్ణి కుటుంబం రచన వృత్తి కులం పేరు జిపిడి గోపు మరాఠీ ఇంగ్లీష్ ప్రముఖ అవార్డులు మహారాష్ట్ర రాష్ట్ర పురస్కారం సంగీత నాటక అకాడమీ అవార్డు ఆయన నాటక రచయితకు సంగీత నాటక అకాడమీ అవార్డు 1996 కళా గౌరవం పురస్కార్ 2005 మరియు సాహిత్యానికి జీవన్ గౌరవ పురస్కా 2010 అందుకున్నాడు ఆయన మూడు దశాబ్దాల పాటు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ఆఫ్ లైఫ్ లెటర్స్ అండ్ పాలిటిక్స్ అనే శీర్షికతో ఒక కాలం రాశాడు ఆయన ఢిల్లీలోని ఇనిస్ట్యూట్ ఆఫ్ చైనీస్ స్టడీస్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు మరియు దాని డైరెక్టర్గా కూడా పనిచేశాడు తర్వాత ఆ సంస్థ దేశ్పాండే కుటుంబంతో కలిసి ఆయన జ్ఞాపకార్థం జిపి దేశ్పాండే అవార్డులు స్థాపించింది జీవిత చరిత్ర నాసిక్ లో జన్మించిన దేశ్పాండే రహీమత్పూర్ లో పెరిగారు మరియు అక్కడే పాఠశాల విద్యను అభ్యసించినాడు ఆయన బరోడాలోని మహారాజ సంజీవరావు విశ్వవిద్యాలయం నుండి ప్రాచీన భారత చరిత్రలో ఎంఏ పూర్తి చేసి న్యూఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ లో పీహెచ్డీ కోసం చేరారు ఈ స్కూల్ తదనంతరం జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో భాగమైంది దేశ్పాండే తన పిహెచ్డిని పూర్తి చేసి ఆ తర్వాత న్యూఢిల్లీలోని జోహార్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని తూర్పు ఆసియా అధ్యయనాల కేంద్రంలో బోధించినాడు రచన గేష్ పాండే ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ ఈపిడబ్ల్యు మరియు జర్నల్ ఆఫీస్ ఆర్ట్స్ అండ్ ఐడియాస్ వంటి పత్రికలకు సంపాదకత్వం వహించినాడు మరియు అతని మూడు దశాబ్దాల పాటు ఈ పిడబ్ల్యులో ఒక కాలం రాశాడు సంస్కృతి మరియు రాజకీయాలపై అతని వ్యాసాలు సంకలనం డైలాగ్ పిక్స్ ఆఫ్ డిఫిట్ ప్రాబ్లం ఆఫ్ కల్చర్ ఇన్ పోస్ట్ కాలోని ఇండియా 2006లో ప్రచురించబడింది మరియు అతను ఇత్యాది ఇత్యాది కవిత అనే కవిత సంకలనాన్ని కూడా విడుదల చేసినారు అతను 2004లో సాహిత్య అకాడమీ ప్రచురించిన అనువాదంలోకి భారతీయ నాటకాల సంకలనం మోడరన్ ఇండియన్ డ్రామాకు సంపాదకీయుడిగా ఉన్నారు. స్క్రీన్ రైటర్ గా అతని క్రెడిట్ లో గోవింద్ నిహాలని దర్శకత్వం వహించిన ద్రోహు కాల్ 1994 మరియు దేవ్ 24 శ్యామ్ బెనిగల్ దర్శకత్వం వహించిన భారత్ కోచ్ 1989 ఉన్నాయి అతను పూనే 52 అనే మరాఠీ చిత్రంలో అతి చి పాత్రలో కూడా కనిపించినాడు చైనా విదేశాంగ విధానాలపై కొన్ని పుస్తకాలతో సహా అతని 12 పుస్తకాలను లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ సేకరించింది పదవి

#GovindPurushottamDeshpande




విరమణ తర్వాత పూణేలో నివసించినాడు జూలై 2013లో ఆయనకు మెదడులో రక్తస్రావం కావడంతో ఆసుపత్రిలో చేరి ఆ తరువాత కోమాలకు వెళ్లిన ఆయన 74 పిల్ల వయసులో 16 అక్టోబర్ 2013 రోజున ఇంట్లో మరణించినారు దేశ్పాండే భార్య మహిళ హక్కుల కార్యకర్ త అతని కుమార్తె ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లు ఆర్థిక శాస్త్రవేత్త మరియు అతని కుమారుడు లెఫ్ట్ వరల్డ్ బుక్స్ లో ప్రచురణ కర్త మరియు ఢిల్లీలోని జననాట్య మంచులో నాటక కార్యకర్త మరాఠీ నటి జ్యోతి సుభాష్ అతని సోదరి మరియు ఆమె కుమార్తె అమృత కూడా నటి అతని మేనకోడలు కూడా ఈరోజు గోవింద్ పురుషోత్తం దేశ్పాండే గారి వర్ధంతి సందర్భంగా మరొక్కసారి ఘన నివాళులర్పిస్తు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం కర్ణాటక సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బోర్డు సభ్యులు తుళ్ళ విజయేందర్ గౌడ్ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదినము జరుపుకుంటున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బోర్డు సభ్యులు తూళ్ళ విజయేందర్ గౌడ్ గారి జన్మదినము సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ వీరు మా గురువుగారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు శాఖలను ముచ్చటగా నిర్వహించిన మా బీసీ బిడ్డ మా ప్రాంత బిడ్డ మా మండల బిడ్డ మా గీత బిడ్డ మా గౌడ బిడ్డ గౌరవనీయులు మాజీ హోం శాఖ మాత్యులు పెద్దలు నాకు సుపరిచితులు నాకు అన్న సమానులు నాకు గురువు సమానులు తుళ్ల దేవేందర్ గౌడ్ గారి మొదటి కుమారుడు తుల్లా విజయేందర్ గౌడ్ గారి జన్మదినము సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం విజయేందర్ గౌడ్ గారు ప్రస్తుతం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బోర్డు కమిటీలో సభ్యులుగా తెలంగాణ ప్రజలకు సేవలందిస్తున్న విజయేందర్ గౌడ్ గారికి మరియు ఈ పదవిని కట్టబెట్టిన మా ప్రాంతవాసి యువ ముఖ్యమంత్రివర్యులు నాకు సుపరిచితులు కర్నాటి మనోహర్ అను నేను మరియు మా గురువుగారు తుల్లా దేవేందర్ గౌడ్ గారు మాజీ హోం శాఖ మాత్యులు మరియు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు కర్నాటి మనోహర్ గారు తుళ్ళ దేవేందర్ గౌడ్ గారు మేము ముగ్గురం కూడా సిబిఎన్ స్కూల్లో చదివిన రాజకీయ విద్యార్థులము అని చెప్పడానికి సంతోషిస్తున్నాను ఎందుకు అనగా మిడ్జిల్ మండలం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి జడ్పిటిసిగా గెలుపొంది ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలందిస్తున్న రేవంత్ రెడ్డి గారు ఒక జెడ్పిటిసి స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన కల్వకుర్తివాసి మా అందరికీ సుపరిచితుడు నల్లమల్ల పులిబిడ్డ నిన్ను మరువదు మా మహేశ్వరం గడ్డ అనే నినాదంతో ముందుకు సాగుతున్న ముద్దుబిడ్డ మా మహేశ్వరం నియోజకవర్గానికి భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడిగా సేవలందిస్తున్న మీ కర్నాటి నన్ను నా మండలంలోని అన్ని పార్టీల నాయకులు అనగా బిజెపి సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొని భారత ఫ్యూచర్ సిటీకి జేఏసీ గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకున్న నా మండల ఆల్ పార్టీ నాయకులకు అభినందనలు శు భాకాంక్షలు తెలుపుతూ మరి ఈరోజు జన్మదినము జరుపుకుంటున్న నా అన్న కొడుకు నా ప్రాంతవాసి నా తుక్కుగూడవాసి నా మండల వాసి బీసీ బిడ్డ ప్రస్తుతము వీరు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీలో సభ్యులుగా తెలంగాణ ప్రజలకు సేవలు అందిస్తూ మరియు వారి నాన్నగారు పెద్దలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ హోం శాఖ మాత్యులు నాకు సుపరిచితులు మేమందరం కూడా సిబిఎన్ స్కూల్లోనే చదివిన రాజకీయ విద్యార్థులము అని చెప్పడానికి సంతోషిస్తున్నాను ఈరోజు నా అన్న కొడుకు తుల్లా విజయేందర్ గౌడ్ గారు జన్మదిన జరుపుకుంటున్న సందర్భంగా మీరు మరిన్ని జన్మదినములు జరుపుకొని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మరియు మీ నాన్నగారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 50 నుండి 60 వరకు ఎమ్మెల్యే స్థానాలు పెరుగుతున్నందువలన మీరు మీ నాన్నగారి అడుగుజాడలలో నడుస్తూ మా మహేశ్వరం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచి మీ సేవలను మా మహేశ్వరం నియోజకవర్గ బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అందరికీ మీ సేవలు అందించాలని కోరుకుంటూ మీ నాన్నగారి అభిమానిగా మీ నాన్నగారికి ఒక శిష్యునిగా మా మహేశ్వరం నియోజకవర్గానికి రాబోయే రోజులలో కాబోయే బీసీ బిడ్డ తూళ్ళ విజయేందర్ గౌడ్ గారు కావాలని ముక్తకంఠంతో మహేశ్వరం మండల ప్రజలు మహేశ్వరం మండల దేవేందర్ గౌడ్ అభిమానులు అందరూ కూడా నిన్ను గెలిపించుకొని మీతో సేవలు చేయించుకోవాలని కోరుకుంటూ మీ నాన్నగారి అభిమానిగా తుళ్ళ దేవేందర్ గౌడ్ గారి శిష్యునిగా కర్నాటి మనోహర్ గా తెలియపరుస్తా ఉన్నాను మరియు కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.. దుర్గాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు






**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ :17** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాభవాని అమ్మవారిని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంగారెడ్డి పట్టణంలోని కల్వకుంట రోడ్డు, శాంతినగర్ వద్ద కసిని చంద్రకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గాభవాని అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని శ్రీ జయదుర్గాదేవి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కౌన్సిలర్ దశరథ్ రెడ్డి, జీవీ శ్రీనివాస్, విఠల్, మోహన్, చక్రపాణి, కసిని చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర గోదావరిలో మళ్లీ బోటింగ్‌కు అనుమతి

ఎమ్మెల్యే రామారావు పటేల్ చొరవతో గంగపుత్ర కుటుంబాలకు ఊరట




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :17-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్.** బాసర: బాసరలోని గోదావరి నదిలో గత రెండేళ్లుగా నిలిచిపోయిన బోటింగ్ వ్యవస్థను తిరిగి ప్రారంభించేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ చొరవతో ఈ ప్రక్రియ ముందుకు సాగడంతో బోటింగ్‌పై ఆధారపడి జీవిస్తున్న సుమారు వంద మంది గంగపుత్ర కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మళ్లీ అందుబాటులోకి రానున్నాయి
ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ చొరవతో అధికారులు బోటింగ్ పునఃప్రారంభానికి అనుమతివ్వడం పట్ల గంగపుత్ర సంఘ సభ్యులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ జీవనోపాధికి మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో పాటు సర్పంచ్ వెంకటేష్ గౌడ్, బాసర గ్రామ బీజేపీ నాయకులకు గంగపుత్ర సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. బోటింగ్ పునఃప్రారంభంతో గంగపుత్ర కుటుంబాలకు ఉపాధి లభించడంతో పాటు బాసరకు వచ్చే భక్తులు, పర్యాటకులకు కూడా ప్రయోజనం కలగనుంది.

## మూల నక్షత్రం సందర్భంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 17-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత విశిష్టమైన మూల నక్షత్రం సందర్భంగా నిర్మల్ జిల్లా బాసరలోని ప్రసిద్ధ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు తన సతీమణి విజయలక్ష్మి గారితో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దంపతులకు అర్చకులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహా సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించగా, అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి గారు, ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, అల్లోల సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పీవీ రమణారెడ్డి, కోఆప్షన్ మెంబర్ మేడారం ప్రదీప్, నిర్మల్ మండల కన్వీనర్ మలేష్, పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రాంచందర్, మాజీ సర్పంచ్ పి. రమేష్ రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొప్పుల శ్రీధర్, రవికిరణ్, రమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మండపాలను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి సందర్శించిన మాద్రి పృథ్వీరాజ్ గారు.



అక్టోబర్ 17 ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767 పటాన్చెరు పట్టణంలోని రాజన్ సింగ్ గారి ఆధ్వర్యంలో మరియు శ్రీరామ్ నగర్ కాలనీ, మహంకాళి టెంపుల్, మాణిక్ ప్రభు మందిరం, జీహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్‌లలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్న మాద్రి పృథ్వీరాజ్ గారు. రాజన్ సింగ్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సుందరంగా అలంకరించడంతో పాటు, భక్తులను ఆకట్టుకునేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ వేడుకలు ఆధ్యాత్మికతతో పాటు సంప్రదాయ కళలకు వేదికగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులను అభినందించిన మాద్రి పృథ్వీరాజ్ గారు, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## మద్ది కాయల ఓంకార్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

(ఇయ్యాల వర్ధంతి)



మద్ది కాయల ఓంకార్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు ఆయన నర్సంపేట నియోజకవర్గం నుండి 1972 నుండి 1989 వరకు ఎమ్మెల్యేగా గెలిచాడు ప్రస్తుత పదవులు అధికారకాలం 1972 నుండి 94 వరకు వ్యక్తిగత వివరాలు జననము 1924 ఏపూరి గ్రామం ఆత్మకూరు మండలం సూర్యాపేట జిల్లా తెలంగాణ రాష్ట్రం మరణము 17 అక్టోబర్ 2008 ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ హైదరాబాదులో మరణించినాడు జాతీయత భారతదేశ రాజకీయ పార్టీ ఎం సి పి ఐ యు తల్లితండ్రులు మతికాల రామయ్య అనంతలక్ష్మి జీవిత భాగస్వామి మద్దికేయాల లక్ష్మి సంతానం మద్ది కాయల విజయ్ కుమార్ మద్దికేయాల అశోక్ అద్ది కాయల ఓంకార్ సుధాకర్ డాక్టర్ జ్యోతి జననము మద్ది కాయల ఓంకార్ నైటు 24 తెలంగాణ రాష్ట్రం సూర్యపేట జిల్లా ఆత్మకూరు మండలం ఏపూరి గ్రామం మద్దికేల రామయ్య అనంతలక్ష్మి దంపతులకు జన్మించినాడు రాజకీయ జీవితం మధ్యకాలం ఓంకార్ 16 సంవత్సరాల వయసులోనే నిజాం నవాబ్ పాలన నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆంధ్ర మహాసభలో 1944లో వాలంటీర్ గా చేరినాడు ఆయన ప్రజలకు పోరాట చైతన్యాన్ని నూరి పోసి పోరాటంలో భాగస్వామ్యం చేస్తూ భూమిని భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తుపాకీ అందుకొని సాయుధ పోరాటం చేసినాడు ఓంకార్ ఉద్యమ కాలంలోనే సిపిఎం పార్టీలో చేరినాడు ఆయన పార్టీ అవసరాల రీత్యా వరంగల్ జిల్లాలో సిపిఎం నిర్మాణం కోసం పార్టీ ఆదేశాలు అనుగుణంగా నర్సంపేటలో పనిచేసిన ఓంకార్ 1972 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెండెం కట్టయ్య పై గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంట ప్రతాపరెడ్డి పై 1983లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెండం కట్టయ్య పై పరుషగా ఎమ్మెల్యేగా గెలిచినాడు ఓంకార్ సిపిఎం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు అనే నేపంతో సిపిఎం పార్టీ నుండి బహిష్కరించింది ఆయన తర్వాత 1985 ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి ఎంసిపిఐఎం పేరుతో స్వతంత్రం అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి మండల ఉపేంద్రరావు పై 1989లో ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఏపూరి జనార్దన్ రెడ్డి పై స్వతంత్ర అభ్యర్థిగా గెలిచినాడు ఆయన 1994లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి చేతిలో 87 ఓట్ల స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన ఈరోజు మద్ది కాయల ఓంకార్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న బృంద కారత్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న పెద్దలు బృందా కారత్ గారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటూ మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం బృందాకా భారతదేశానికి చెందిన రాజకీయ నాయకురాలు ఆమె 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయి ప్రస్తుతం సిపిఐ మార్క్ లిస్ట్ పార్టీలో పోలీసులు సభ్యురాలిగా పనిచేస్తుంది బృందాకార రాజకీయాల్లోకి రాకముందు లండన్ లోని ఎయిర్ ఇండియాలో నాలుగేళ్ల పాటు పనిచేసింది సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు అధికారంలో ఉన్న వ్యక్తి అధికార ప్రారంభం 2005 రాజ్యసభ సభ్యురాలు పదవీకాలం 2005 నుండి 2011 వరకు వ్యక్తిగత వివరాలు అక్టోబర్ 17 1947 ప్రస్తుత వయసు 79 సంవత్సరంలో జన్మస్థలము కలకత్తా పశ్చిమ బెంగాల్ భారతదేశం రాజకీయ పార్టీ సిపిఎం జీవిత భాగస్వామి ప్రకాష్ కారత్ రాజకీయ జీవితం బృందాకార 971లో కలకత్తాలో విద్యార్థి ఉద్యమాలతో ఆమె రాజకీయాల్లోకి వచ్చి 971లో సిపిఎం పార్టీలో చేరింది ఆమె ట్రేడ్ యూనియన్ కార్యకర్తల్లో పాల్గొనేందుకు కలకత్తా నుండి ఢిల్లీకి మఖ మార్చి ఉత్తర ఇల్లీలోని టెక్స్టైల్ మిల్లుల యూనియన్ ఆర్గనైజేషన్ గా పనిచేయడం ప్రారంభించింది బృంద దేశంలో ఉన్న అత్యాచార నిరోధక చట్టాలలో సంస్కరణ కోసం విస్తృత ప్రచారం చేపట్టింది ఆమె 1993 నుండి 2004 వరకు ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ ఐద్వా ప్రధాన కార్యదర్శిగా పనిచేసింది బృందాకా 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికై అదే సంవత్సరం సిపిఎం పార్టీలో పోల్యుట్ బ్యూరో సభ్యురాలిగా తొలి మహిళగా గెలుపొందింది ఈరోజు బృందాకారత్ గారి జన్మదినం సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శు భాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మీరు నిండు నూరేళ్లు బ్రతికి ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలను కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## కొర్లపాటి శ్రీరామమూర్తి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ కర్నాటి మనోహర్

కొర్లపాటి శ్రీరామమూర్తి



కొర్లపాటి శ్రీరామమూర్తి

కొర్లపాటి శ్రీరామమూర్తి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 17 అక్టోబర్ 1929 రోజున మరణము 26 జూలై 2011 రోజున మరణించినాడు విమర్శకుడు సాహితీ పరిశోధకుడు కవి నాటక కర్త దర్శకుడు కథకుడు ఉత్తమ అధ్యాపకుడు బహువిధ ప్రతిభ సామర్థ్యాన్ని ప్రదర్శించిన విజ్ఞాన ఘని ఆచార్య కూర్లపాటి శ్రీరామ్మూర్తి వేయి వసంతాలు మించి చరిత్ర ఉన్న తెలుగు సాహిత్యం లో శోధించి సాధించిన మహత్తర ఇతివృత్తాలతో ప్రచురించిన రచనల సంఖ్య స్వల్పమే తనలోని సృజనాత్మక అధ్యాయన దిశగా కొత్తదారులు పట్టించిన పరిశోధక మేధావి ఆచార్య కొర్లపాటి శ్రీరామ్మూర్తి ఆయన వెలువరించిన పరిశోధన గ్రంథాలకు గౌరవ సూచకంగా కేంద్ర సాహిత్య అకాడమీ 2009లో ప్రతిష్టాత్మక లక్ష రూపాయల నగదు బహుమతి అందించింది భాషా సన్మానం పురస్కారం ఆయన వరించింది జననము 17 అక్టోబర్ 19 కుర్లపాటి శ్రీరామమూర్తి గారు మరణము 26 జూలై 2011 వయస్సు 81 సంవత్సరంలో ఇతర పేర్లు కొర్లపాటి శ్రీరామమూర్తి ప్రసిద్ధి విమర్శకుడు సాహితీ పరిశోధకుడు కవి నాటక కర్త దర్శకుడు ప్రయోక్త కథకుడు ఉత్తమ అధ్యాపకుడు భార్య వెంకటరమణమ్మ తండ్రి కొర్లపాటి మన్యం తల్లి మణిరత్నం జీవిత విశేషాలు తూర్పుగోదావరి జిల్లా అంబాజీపేట తాలూకా కొర్లపాటి వారి పాలెం లో కొర్లపాటి మన్యం రత్నమని దంపతులకు మూడో సంతానంగా 17 అక్టోబర్ 19 రోజున శ్రీరామ్ మూర్తి గారు జన్మించినారు స్కూలు ఫైనల్ చదువుతుండగా అకస్మాత్తుగా తండ్రి మరణం తన తోబుట్టువులు ఐదుగురిలో శ్రీరామ్ నడిపి వాడు అమ్మకు తోడుగా ఇంటిని చక్కదిద్దడానికి శ్రీరామ్ చదువును త్యాగం చేయాల్సి వచ్చింది తాతల కాలం నుంచి కునికి పుచ్చుకున్న జ్యోతిష్య శాస్త్ర విద్యకు తోడు పూర్వికులు నుంచి సంకల్పించిన వ్యవసాయాన్ని చేసుకుంటూ వచ్చిన తండ్రి అకాల మరణంతో ఆ కుటుంబ బరువు బాధ్యతలు యుక్తవయసులో ఉన్న శ్రీరామ్ భుజాల మీద పడ్డప్పుడు దిక్కుతోచలేదు అప్పుడప్పుడు నాన్నతో పొలానికి వెళ్లి వ్యవసాయం చేసుకోవడమే గాని గడ్డిపరకంత సాయం చేసి ఎరగడు కానీ తప్పలేదు పాలేరులను కూలీలను పెట్టి తాలు వ్యవసాయం చేసుకుంటూ పొలం గట్ల మీద కూర్చుని పుస్తకాల్లో మునిగిపోయేవాడు సాహిత్య గ్రంథాలు చదువుకుంటూ రచన వ్యాసాంగం కొనసాగించేవాడు అలా మూడేళ్లు గడిచాక శ్రీరామ్ ఉన్నత చదువులకు అవకాశం దొరికింది కాకినాడలోని పీఠ కాపుర దిశ కళాశాలలో నేటి పీఆర్ ప్రభుత్వ కళాశాల ఇంటర్మీడియట్ 1950 1951లో భీమవరంలోని డబ్ల్యూ జిబి కళాశాలలో నేటి డిఎన్ఆర్ కళాశాల లో బిఎ చేసినాడు ఇంటర్ పూర్తవుగానే నల్ల సుబ్బారావు అమ్మాయి అమ్మ దంపతుల 5 సంతానం వెంకటరమణమ్మతో పరిణయం అయింది భీమవరంలో బిఏ పూర్తయ్యాక 1953 1955 మధ్యకాలంలో భీమవరంలో రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో ట్యూటర్ గా పనిచేసినాడు ఏయులో కాలు పెట్టక మునుపే పెద్దమనిషి పట్టుదల కాలసర్పం నటన తదితర నాటకాలు రాశాడు అప్పట్లో ఏయు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చారిత్రక నవలల పోటీల్లో 1955 జనవరి నెలలో కొర్లపాటి శ్రీరామ్మూర్తి రచనకు బహుమతి లభించింది 1955 జూన్ లో బిఏ ఆనర్స్ చదువు కోసం విశాఖపట్నంలో కాలు మోపినాడు 1957లో బిఏ ఆనర్స్ లో గోల్డ్ మెడల్ సాధించి చదువు పూర్తవుగానే ఏయు శ్రీనాథుడు సాహిత్యం అని అంశంపై పరిశోధక విద్యార్థిగా ఓ మెట్టు పైకెక్కినాడు 1959లో ఏయు లెక్చరర్ గా కొత్త బాధ్యతలు స్వీకరించినాడు 963లో తాను పరిశోధనకు ఎంపిక చేసుకున్న శ్రీనాథుడు కవిత సంపుతానికి మంచి గుర్తింపు లభించింది శ్రీరామ్ మూర్తి ఆంధ్ర విశ్వ కళా పరిషత్ తెలుగు శాఖలో 1959 నుంచి 1966 వరకు లెక్చరర్ గా 966 నుండి 1983 వరకు రీడర్గాను 1983 నుండి 1989 వరకు ప్రొఫెసర్ గాను బాధిత నిర్వహించినాడు 979 నుండి 1982 మధ్యకాలంలో తెలుగు శాఖ అధ్యక్షునిగా వ్యవహరించి నాడు 1989లో ఆశ్చర్యనిగా పదవి విరమణ చేసిన తర్వాత 1990లో యూజీసీ ఎమిరేటిస్ ఫెలోగా నియమితులయ్యాడు పరిశోధన కార్యక్రమాన్ని కొనసాగించినాడు నిరంతర అధ్యాయనం పరిశోధన వ్యాస గ్రంధా రచన శ్రీరామమూర్తి నిత్య కృత్యాలు ఆకాశవాణిలో ఈయన చేసిన సాహిత్య ప్రసంగాలు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి ఈయన పరిశోధన వ్యాసాలు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాయి ఈయన రాసిన ఈశ్వరార్చన కళాశాలకు అని పరిశోదాత్మక గ్రంధానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి తెలుగులో మొట్టమొదటి డిలీట్ లభించింది మరణము 26 జూలై 2011 రోజున మరణించినాడు ఈరోజు కొర్లపాటి శ్రీరామ్మూర్తి గారి జయంతి సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మన మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

## కైలాస్ టేకిడి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గారు



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 17-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. ఈ రోజు బథ్ మండలంలోని నిగిని గ్రామ సమీపంలో గల ప్రసిద్ధ శ్రీ కైలాస్ టేకిడి శివాలయాన్ని బోథ్ మాజీ ఎంపీపీ శ్రీ తుల శ్రీనివాస్ గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, 24 సంవత్సరాల క్రితం లింబ మహారాజ్ గారి కలలో రావడంతో ఇక్కడ అటవీ ప్రాంతంలో గుట్ట పైన భక్తుల సహకారంతో శివాలయాన్ని ప్రారంభించారని తెలిపారు. దట్టమైన అటవీ ప్రాంతం ఉండడంతో రోడ్డు సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, తాను మార్కెట్ చైర్మన్, ఎంపీపీగా ఉన్న సమయంలో గ్రామస్తుల సహాయ సహకారాల తో మొరం రోడ్డు వేయడం జరిగిందని అన్నారు. తరువాత కేసీఆర్ గారి ప్రభుత్వంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి కృషితో 13 కోట్లతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ కరెంట్ సౌకర్యం లేదని, ఫారెస్ట్ వారు రోడ్డును ఆపడం జరిగిందని పేర్కొన్నారు. శాసన సభ్యులు అనిల్ జాదవ్ గారు ఎంపీ గారితో కలిసి మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే రోడ్డును పూర్తి చేయిస్తానని తెలిపారని అన్నారు. అలాగే భక్తులకు అవసరమైన సౌకర్యాలను, చేయాల్సిన పనులపై ఎమ్మెల్యే గారు త్వరలోనే పూర్తి చేస్తానని తెలిపారని చెప్పారు. శివయ్యను కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని, శివయ్య అనుగ్రహంతో ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూప్చంద్,భక్తులు పాల్గొన్నారు .

## నా తమ్ముడు నా అత్యంత సన్నిహితుడు ఏనుగంటి రాజు గారి భార్య సుమ మరణం ఇప్పుడే తెలిసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కర్నాటి మనోహర్




నా తమ్ముడు నాకు అత్యంత సన్నిహితుడు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పద్మశాలి సమాజం కోసం బీసీ సమాజం కోసం నేత సమాజం కోసం చేనేత సమాజం కోసం ఎల్లప్పుడు ముందుండి నడిపిస్తున్న ముద్దుబిడ్డ ఏనుగంటి రాజు గారి భార్య స్వర్గీయ సుమ గారి మరణం చాలా బాధాకరం రాజు ఆర్ కృష్ణయ్య అన్నగారికి అత్యంత సన్నిహితునిగా బీసీ సామాజిక వర్గానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు 24/7 ఆర్ కృష్ణయ్య గారికి అందుబాటులో ఉంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ బిజెపి పార్టీలో చురుకైన కార్యకర్తగా చురుకైన నాయకునిగా సేవలందిస్తున్న నా తమ్ముడు ఎనుగంటి రాజు గారికి అతి చిన్న వయసులో భగవంతుడు వారి భార్యను దూరం చేయడం బాధాకరం ఏది ఏమైనా భగవంతుని నిర్ణయాన్ని ఎవరు ఆపలేరు ఏమి జరిగినా అది మీ కుటుంబానికి మంచి జరగాలని ఆ భగవంతుని వేడుకుంటూ మీ భార్య స్వర్గీయ ఏనుగంటి సుమ గారు ఏ లోకంలో ఉన్న ఆ భగవంతుడు వారి ఆత్మకు శాంతినివ్వాలని మరియు వారి కుటుంబ సభ్యులకు మరియు వారి ఇద్దరు అమ్మాయిలకు భగవంతుడు వారి భర్త ఏనుగంటి రాజుగారికి ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ ఏనుగంటి రాజు గారి అన్నగా కర్నాటి మనోహర్ మహేశ్వరం జాతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం ఏనుగంటి సుమ గారు మీరు ఏ లోకంలో ఉన్న భగవంతుడు ఆత్మ శాంతించాలని కోరుకుంటూ మరొక్కసారి, ఓం శాంతి, ఓం శాంతి, ఓం శాంతి, స్వర్గలోక ప్రాప్తిరస్తు

## దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోవాలి



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్: 17** జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు రాజ×ూు అధ్యక్షులు ఎండీ షఫీ అహ్మద్ వినతి సంగారెడ్డి: జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను గుర్తించి, అర్హులైన అభ్యర్థులతో వాటిని త్వరితగతిన భర్తీ చేయాలని స్పైనల్ కార్డ్ ఇంజూరీస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (రాజ×ూు) రాష్ట్ర అధ్యక్షులు ఎండీ షఫీ అహ్మద్ కోరారు. ఈ మేరకు శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎండీ షఫీ అహ్మద్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు రాజ్యాంగం, చట్టాల ద్వారా కల్పించిన హక్కులు సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వ శాఖలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో దివ్యాంగులకు కేటాయించిన రోస్టర్ రిజిస్టర్లను సమగ్రంగా పరిశీలించి, భర్తీ చేయకుండా మిగిలిపోయిన బ్యాక్‌లాగ్ పోస్టుల వివరాలను తక్షణమే సేకరించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన దివ్యాంగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నం.19, తేదీ 18-08-2026 ప్రకారం దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి గడువును 31-03-2028 వరకు పొడిగించిన నేపథ్యంలో ఖాళీల వివరాలను సేకరించడమే కాకుండా, వాటి భర్తీకి అవసరమైన తదుపరి చర్యలను కూడా నిర్దిష్ట కాలపరిమితిలో చేపట్టాలని కోరారు. వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల వివరాలను సేకరిస్తున్నామని, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు షఫీ అహ్మద్ తెలిపారు. దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు సమాజంలో గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీూ=ణ ×చీణ×ూ జిల్లా నాయకురాలు జీ. ప్రవీణ, రాజ×ూు జిల్లా నాయకులు ఎండీ ఫయ్యాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శీర్షిక: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారితో వీడియో కాల్ ద్వారా ఆత్మీయ సమావేశం

- కల్లెడ సాయి మాదిగ.




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :17-10-2026** నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ఈరోజు నిర్మల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం, ఏంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాదిగ జాతి ముద్దుబిడ్డ, పద్మశ్రీ గౌరవనీయులు శ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారితో వీడియో కాల్ ద్వారా మాట్లాడటం జరిగింది.ఈ వీడియో కాల్ సంభాషణలో నిర్మల్ జిల్లాలో నేను చేపడుతున్న కార్యాచరణను, ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలను అన్నగారికి వివరించాను. ముఖ్యంగా ముధోల్ నియోజకవర్గ ప్రజలు, యువకులు అన్నగారి రాక కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారని త్వరలో ముధోల్ గడ్డ మీద అన్నగారి బహిరంగ సభను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అలాగే నా సేవ, నా కార్యక్రమాలు కేవలం మాదిగ జాతికే పరిమితం కాకుండా, అన్నగారి ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాల, అన్ని కులాల పేద ప్రజల కోసం ఉంటున్నాయని అన్నగారికి తెలపడం జరిగింది. దీనిపై స్పందించిన అన్నగారు, నా పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అన్నగారు ఎలాంటి కార్యాచరణ ఇచ్చినా వారి అడుగుజాడల్లో నడుస్తూ, నూతన నవ యువకులను తీర్చిదిద్దుతూ, నిర్మల్ జిల్లాలో ఏంఆర్పిఎస్ ను మరింత బలోపేతం చేయడంలో నా వంతు పాత్రను అన్నగారి ఆశీస్సులతో ముందుకు కొనసాగిస్తానని తెలపడం జరిగింది. దానికి అన్నగారు సాయి, తమ్ముడు,ఇలాగే ముందుకు వెళ్ళు, నా ఆశీస్సులు ఎప్పుడూ నీకు ఉంటాయి" అని వీడియో కాల్ లోనే ఆశీర్వదించడం జరిగింది. అన్నగారి ఆశీస్సులు నాకు ఎంతో స్ఫూర్తినిస్తున్నాయి. జై మాదిగ! జై ఎమ్మార్పీఎస్ ఇట్లు, మీ ఆత్మీయ సోదరుడు కల్లెడ సాయి మాదిగ ఏంఆర్పిఎస్ నిర్మల్ జిల్లా,దండోరా కార్యకర్త

## కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ముధోల్ ఎమ్. ఎల్.ఏ.

అవసరమైతే తప్ప నీటిని వృధా చేయకండీ..



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది: 17-10-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓ ,బీ,సీ లబ్ధిదారులకు మంజూరైన కళ్యణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ముధోల్ ఎమ్.ఎల్.ఏ.పవార్ రామారావు పటేల్ శనివారం పంపిణీ చేశారు. అంతకు ముందు దుర్గామాత శరన్నవరాత్రుల సందర్భంగా మండలంలోని సిర్పెల్లి ( హెచ్), పార్డీ( కే) గ్రామాలలోని వివిధ రకాల దుర్గామాతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం కుబీర్ రైతు వేదికలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్. ని .నో ప్రభావంతో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురువలేక పంటలకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీ.బీ.జీ - రాంజీ పథకంలో భాగంగా వివిధ రకాల పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గోనెలు కళ్యాణ్, కుబీర్ మేజర్ గ్రామ సర్పంచ్, కందూర్ సాయినాథ్ , అంతర్ని, బెల్గాం, చాత, ధార్ కుబీర్ ,హెల్డ, చొండి, మాలేగాం, పాంగ్ర, పార్డీ( కే), రాజూరా, పార్డీ ( బీ) తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్లు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా ఎరుకలి శ్రీనివాస్ నియామకం




**చేవెళ్ల అక్టోబర్ 17 మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్** చేవెళ్ల మండలం ఎనికేపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి శ్రీనివాస్‌ను రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నియమించారు. గత పది సంవత్సరాలుగా పార్టీ కార్యకర్తగా చురుకుగా పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన పాత్ర పోషిస్తున్న శ్రీనివాస్‌కు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, కార్యకర్తగా సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఆయనకు జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన అనుచరులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామకంతో ఎనికేపల్లి గ్రామంతో పాటు చేవెళ్ల ప్రాంతంలో ఆయనకు పరిచయమున్న పార్టీ శ్రేణుల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా ఎరుకలి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్టీ మోర్చాను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, తనకు అప్పగించిన బాధ్యతలకు పూర్తి న్యాయం చేస్తానని ఎరుకలి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## లక్ష పుష్పార్చన, శ్రీ లలితా సహస్రనామ పూజలు నిర్వహించిన ఏలేటి కవితమహేశ్వర్ రెడ్డి దంపతులు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 17-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నిర్మల్ జిల్లా ఉ రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, సుభిక్షం కోసం, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, వారి సతీమణి ఏలేటి కవితారెడ్డి గారు లక్ష పుష్పార్చన, శ్రీ లలితా సహస్రనామ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రార్థిస్తూ నిర్మల్ జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు సాగు చేసిన పంటలు సమృద్ధిగా పండి మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లా, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, నిర్మల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు..



అక్టోబర్ 17ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767 పటాన్చెరు పట్టణంలోని జె.పి. కాలనీలో బ్రహ్మంగారి దేవాలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శ్రీ బ్రహ్మంగారి కల్యాణోత్సవం కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం శాంతినగర్, రామేశ్వరం బండ, ఇంద్రేశం నవీన్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో 26వసారి నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమ మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలతో మమేకమైన మాద్రి పృథ్వీరాజ్ గారు.

## హృదయపూర్వక ధన్యవాదాలు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 17-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవరకోట దేవస్థానము, నిర్మల్ ఈరోజు మన దేవరకోట దేవస్థానంలో స్వామివారి అన్నప్రసాద సేవ కోసం శ్రీ కామాటి సావిత్రి యాదవ గారు మరియు శ్రీ కామాటి వేణుగోపాల్ గారు 50 ప్లేట్లు, 7 గ్లాసులను స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ సందర్భంగా వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము. అలాగే, మన దేవస్థానం ఆస్థాన గాయకులైన శ్రీ కామాటి వేణుగోపాల్ గారికి స్వామివారి విశేష ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము. భక్తితో చేసే ప్రతి సమర్పణ స్వామివారికి ప్రీతికరమైనది. అన్నప్రసాద సేవకు అవసరమైన సామగ్రిని సమర్పించి తమ భక్తిని చాటుకున్న వారికి దేవస్థానం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు.

## ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్, సైబర్ ఫ్రాడ్ సిండికేట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్, ముంబై, పుణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో మనీలాండరింగ్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని గుర్తించినట్లు ఈడీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 13న నిర్వహించిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (ూవీూ) కింద, ఈ కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొంది. "ఆల్ ప్యానెల్ ఎక్స్ఛేంజ్", "వీ+వీ91" అనే ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణె, ముంబై, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన అధికారులు, ఎడ్సమ్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది. రాంధాని సంస్థ "ఐపైసా" (ఱూఱఱయి) అనే ప్రత్యేక పేమెంట్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించి, దాని ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆపరేటర్ల కోసం 200కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా లావాదేవీలు నడిపినట్లు ఈడీ గుర్తించింది. ఈ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ అక్రమ లావాదేవీలకు, నిధుల మళ్లింపునకు కొన్ని సహకార బ్యాంకులు కూడా సహకరించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బును మూడు మార్గాల్లో దేశం దాటించినట్లు గుర్తించారు. వాణిజ్య లావాదేవీల ముసుగులో ఓవర్ ఇన్వాయిసింగ్ ద్వారా, ఏపీఎంసీ యూనిట్ల పేరుతో తెరిచిన మ్యూల్ ఖాతాల నుంచి నగదు విత్‌డ్రా చేయడం ద్వారా, చివరిగా క్రిప్టో కరెన్సీ రూపంలోకి

# న్యాయం కోసం నిలబడండి

న్యాయవిద్య పూర్తి చేసుకుని వృత్తిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులపై దేశం ఎన్నో ఆశలు పెట్టుకుందని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ అన్నారు. న్యాయం కోసం ధైర్యంగా నిలబడాలని, వ్యక్తుల స్వేచ్ఛను కాపాడాలని సూచించారు. వృత్తిలో నిజాయతీగా ఉంటూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. శనివారం కర్ణాటక బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ 34వ స్నాతకోత్సవంలో సీజేఐ పాల్గొని మాట్లాడారు. న్యాయవిద్య అంటే చట్టాలను చదివి తెలుసుకోవడం మాత్రమే కాదని చెప్పారు. విభిన్న అభిప్రాయాలను అర్థం చేసుకోవడం, సమాజానికి సేవ చేయడం కూడా అందులో భాగమని వివరించారు. న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూనే, వారి నుంచి ఎన్నో ఆశిస్తున్నానని సూర్యకాంత్ అన్నారు. చట్టాలపై అవగాహన ఉండటంతో పాటు, న్యాయం కోసం నిలబడే ధైర్యం కూడా న్యాయవాదులకు ఉండాలని చెప్పారు. తమ సమస్యలను చెప్పుకోలేని వారి మాటలను కూడా ఓపికగా వినాలని సూచించారు. న్యాయవృత్తి అంత సులభమైనది కాదని సీజేఐ అన్నారు. చట్టాలు, గత తీర్పులపై పట్టు సాధించడంతో పాటు, సరైన విషయాల కోసం ధైర్యంగా పోరాడాలని చెప్పారు. ఇతరుల బాధలను అర్థం చేసుకునే గుణం కూడా ఉండాలని సూచించారు. వృత్తిలో సౌలభ్యం కోసం తమ సూత్రాలను పక్కన పెట్టకూడదని, సులభమైన మార్గాల కోసం తప్పు నిర్ణయాలు తీసుకోకూడదని విద్యార్థులకు సూచించారు. చదువుకున్న విద్యాసంస్థలో నేర్చుకున్న విలువలను జీవితాంతం గుర్తుంచుకోవాలని చెప్పారు. న్యాయవాద వృత్తి ద్వారా సమాజంలో ఎన్నో మార్పులు తీసుకురావచ్చని సూర్యకాంత్ తెలిపారు. అన్యాయానికి గురైన వారికి న్యాయం చేయడం, వ్యక్తుల



స్వేచ్ఛను కాపాడటం, రాజ్యాంగాన్ని గౌరవించడం ద్వారా ఎంతో సంతృప్తి పొందవచ్చని అన్నారు. విద్యార్థులు న్యాయవాదులుగా తమ బాధ్యతలను నిర్వర్తించడానికే పరిమితం కాకూడదని సీజేఐ సూచించారు. దేశానికి, సమాజానికి కూడా తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. న్యాయవిద్య పూర్తి చేసుకుని బయటకు వెళుతున్న విద్యార్థులు కేవలం చట్టపరమైన విషయాల్లోనే కాకుండా, ప్రజల్లో ఆశలు నింపే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. "న్యాయవాద వృత్తి పిరికివారి కోసం కాదు. చట్టాలు, న్యాయస్థానలు గతంలో ఇచ్చిన తీర్పులపై పట్టు ఉండడం మాత్రమే సరిపోదు. న్యాయమైన దానిని సమర్థించే ధైర్యం, నిజాయితీ ఉండాలి. న్యాయవాదులకు మేధస్సు ఉంటే సరిపోదు. నిష్పాక్షికత కూడా అవసరం. ఇతరుల వాదనలు వినాలి. ఎదుటి వ్యక్తి గౌరవాన్ని కించపరచకుండానే వారితో విభేదించగలగాలి. నైతిక బాధ్యత కలిగి ఉండాలి. అంతేకాదు ఎంతటి ఒత్తిడినైనా తట్టుకొని స్థిరంగా నిలబడగలగాలి. వృత్తి జీవితంలో ఎక్కడా రాజీపడకూడదు. విలువలకు కట్టుబడి ఉండాలి. నిజాయితీగా ఉంటేనే ఈ వృత్తిలో కీర్తి సుస్థిరంగా ఉంటుంది. రాజీపడాలనే ఆలోచనలు, ప్రలోభాలు, స్వప్రయోజనాలను విడిచిపెట్టాలి. ఒకవేళ అలాంటి సందర్భాలు ఎదురైతే లా కాలేజీల్లో నేర్పిన జ్ఞానాన్నే మీ దిక్సూచిగా చేసుకొని, మీరు ఇక్కడ నేర్చుకున్న విలువలకు కట్టుబడి ఉంటాలి. మీరు ఈ విద్యాలయం నుంచి బయటకు వెళ్తున్నప్పుడు, కేవలం ఒక వృత్తిలోకి వెళ్లడం లేదు. స్వయంప్రతిపత్తికి సంరక్షకులుగా, ప్రజల సేవకులుగా వెళుతున్నారు. చట్టం మీ సహనాన్ని, నైతికతను పరీక్షిస్తుంది. కానీ తప్పులను సరిదిద్దడం, స్వేచ్ఛను పరిరక్షించడం, రాజ్యాంగాన్ని నిలబెట్టడం మొదలైనవి మీకు సంతృప్తిని అందిస్తాయి."

**ఆ విద్యార్థినికి నివాళులు**

ఈ స్నాతకోత్సవంలో దివంగత ఊర్వశి కృష్ణత్రాకు సీజేఐ సూర్యకాంత్ నివాళులు అర్పించారు. ఆమె తన ఎల్ఎల్‌బీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ పొందడానికి ముందే మరణించారు. "ఆమె ఈ రోజు ఇక్కడ ఉండి ఉంటే, ఈ డిగ్రీని అందుకుంటూ, తను సాధించిన డిగ్రీ గురించి తన సహచరులతో పంచుకునేది" అంటూ ఆమె కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సీజేఐ తన సంతాపం తెలియజేశారు. గ్రాడ్యుయేట్లను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది పాత్రను ఈ సందర్భంగా సీజేఐ గుర్తుచేశారు. విద్యార్థుల విజయాలు వారి కుటుంబాల త్యాగాలు, మద్దతు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "మీరు ఈ ప్రపంచంలోకి అడుగుపెడు తున్నప్పుడు, దేశం మిమ్మల్ని కేవలం న్యాయవాదులుగానే కాకుండా, ఆశాకిరణాలుగా చూస్తుంది. అందువల్ల మీ వృత్తి జీవితంగా ఉజ్వలంగా, మీ ప్రయత్నాలు ప్రభావవంతంగా, మీ సేవలు శాశ్వతంగా నిలవాలని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.

# నిలకడగా అడ్వాణీ ఆరోగ్యం

## హెల్త్ బులిటెన్ విడుదల చేసిన ఆసుపత్రి

ఛాతీ ఇన్‌ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిన బీజేపీ అగ్రనేత, మాజీ ఉపప్రధానమంత్రి ఎల్?కే అడ్వాణీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని దిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నామని తెలిపాయి. శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థకు గురైన అడ్వాణీని ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు ఆయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ఆయన న్యూరాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారని ఆసుపత్రి ఒక ప్రకటనలో తెలిపింది.

98 ఏళ్ల వయసున్న అడ్వాణీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ ఏడాది మేలో కూడా వయో సంబంధిత సమస్యలతో ఆయన ఇదే ఆసుపత్రిలో చేరారు. అప్పట్లో కొన్ని రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా అడ్వాణీ నివాసానికి వెళ్లి ఆశీర్వాదాలు తీసుకున్నారు. మోదీతో అప్యాయంగా మాట్లాడిన అడ్వాణీ కొద్ది రోజుల వ్యవధిలోనే మళ్లీ ఆసుపత్రిలో చేరారు. అయితే, అడ్వాణీ హెల్త్? కండీషన్? గురించి తెలుసుకున్న పలువురు రాజీకీయ నేతలు, ఆయన అభిమానులు అడ్వాణీ త్వరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నారు.

**బీజేపీ వ్యవస్థాపక నేతల్లో ఒకరు**

ఎల్‌కే అడ్వాణీ పూర్తి పేరు లాల్‌కృష్ణ అడ్వాణీ. దేశ



రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు కీలక పాత్ర పోషించారు. అంతేకాదు, కేంద్రంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చరిత్రలోనే అత్యంత ప్రముఖమైన అగ్ర నాయకుల్లో ఒకరిగా నిలిచారు. ప్రారంభంలో ఒక చిన్న రాజకీయ శక్తిగా ఉన్న బీజేపీని, దేశంలోనే అధికార పీఠాన్ని కైవసం చేసుకునే స్థాయికి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర కీలకం.

1927 నవంబర్ 8న ఉమ్మడి భారతదేశంలోని కరాచీ (ప్రస్తుతం పాకిస్థాన్?లో ఉంది) నగరంలో జన్మించిన అడ్వాణీ, చిన్న వయసులోనే దేశ విభజన తర్వాత భారతదేశానికి వలస వచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (=ూూ) ద్వారా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి నిబద్ధత గల నాయకుడిగా ఎదిగారు. దేశవ్యాప్తంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేయడంలో అడ్వాణీ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 1990లో ఆయన చేపట్టిన దేశవ్యాప్త రామ రథయాత్ర భారత రాజకీయాల్లోనే ఒక చరిత్రాత్మక మలుపుగా నిలిచింది. అంతేకాదు, బీజేపీ రాజకీయ ప్రాబల్యాన్ని విస్తరించడంలో సహాయపడింది. అలా బీజేపీ చరిత్రలోనే అత్యంత ప్రముఖ నాయకుల్లో ఒకరిగా నిలిచారు.

**ఉపప్రధానిగా భాధ్యతలు చేపట్టి**

అలాగే, పరిపాలనా రంగంలోనూ అడ్వాణీ తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. 2002 నుంచి 2004 వరకు అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో భారతదేశ ఉప ప్రధానమంత్రిగా అడ్వాణీ సేవలు అందించారు. తన రాజకీయ జీవితంలో ఆయన కేంద్ర హోం వ్యవహారాలతో సహా పలు కీలక బాధ్యతలు చేపట్టి, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**భారత రత్న, పద్మ విభూషణ్ పురస్కారాలు**

భారత ప్రజా జీవితానికి, దేశ ప్రగతికి అడ్వాణీ చేసిన అసాధారణ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం, దేశ అత్యున్నత పురస్కారాలతో ఆయన్ను సత్కరించింది. 2024వ సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారత రత్న'ను ప్రదానం చేసింది. అంతకుముందు, 2015లో ఆయనకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మ విభూషణ్' వరించింది. ప్రస్తుతం ఆయన బీజేపీలో ఒక సీనియర్? నాయకుడిగా, పార్టీ రాజకీయ చరిత్రలో కీలక వ్యక్తిగా కొనసాగుతున్నారు.

# సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగం (సీఆర్పీఎఫ్) జవాన్ల పదోన్నతుల్లో నెలకొన్న తీవ్ర జాప్యాన్ని నివారించేందుకు ఒక కీలక ప్రతిపాదనను సిద్ధం చేసింది. సుమారు మూడు దశాబ్దాల క్రితం రద్దు చేసిన 'లాన్స్ నాయక్', 'నాయక్' ర్యాంకులను తిరిగి ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, కానిస్టేబుల్ స్థాయి నుంచి పదోన్నతుల కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న లక్షలాది మంది సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. ఈ ప్రతిపాదనపై సిబ్బంది అభిప్రాయాలను సేకరించేందుకు సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యాలయం తక్షణ చర్యలు చేపట్టింది. కేవలం రెండు రోజుల్లో వ్యవధిలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని యూనిట్లలో 'సైనిక్ సమ్మేళన్'లు నిర్వహించి, జవాన్ల ఫీడ్‌బ్యాక్ సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. దాదాపు 3.25 లక్షల మంది సిబ్బంది కలిగిన సీఆర్పీఎఫ్‌లో ఈ ప్రతిపాదనపై ప్రస్తుతం విస్తృతస్థాయిలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సీఆర్పీఎఫ్‌లో ఒక కానిస్టేబుల్ తన మొదటి పదోన్నతిని (హెడ్ కానిస్టేబుల్‌గా) అందుకోవడానికి సగటున 22 నుంచి 25 ఏళ్ల సమయం పడుతోంది. ఈ సుదీర్ఘ నిరీక్షణ సిబ్బందిలో నైరాశ్యం నింపుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల మధ్య లాన్స్ నాయక్, నాయక్ అనే రెండు అదనపు ర్యాంకులను సృష్టించడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు 1997లో ఈ ర్యాంకులను రద్దు చేసి, వాటిని కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో విలీనం చేశారు. అయితే, భారత సైన్యంలో ఈ ర్యాంకులు ఇప్పటికీ కొనసాగుతుండటం గమనార్హం. ఈ ఏడాది చివరి నాటికి



సైన్యంలో నాలుగేళ్ల సేవలు పూర్తిచేసుకుని మొదటి బ్యాచ్ అగ్నివీరులు పదవీ విరమణ చేయనున్నారు. వీరు కేంద్ర సాయుధ బలగాల్లో చేరేందుకు అర్హత కలిగి ఉంటారు. ఈ తరుణంలో సీఆర్పీఎఫ్‌లో పదోన్నతులు వేగంగా లభిస్తాయనే భరోసా కల్పించడం ద్వారా, నైపుణ్యం గల అగ్నివీరులను పెద్ద సంఖ్యలో ఆకర్షించవచ్చని బలగం భావిస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనపై మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. నిర్ణీత కాల పరిమితిలో పదోన్నతులు కల్పిస్తేనే ఈ సంస్కరణలకు నిజమైన ఫలితం ఉంటుందని పారామిలిటరీ మాజీ సిబ్బంది సంఘం నేత ఒకరు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో, కొత్త ర్యాంకుల వల్ల బెటాలియన్ క్రమశిక్షణకు, ఆపరేషనల్ విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని ఓ సీనియర్ కమాండెంట్ పేర్కొన్నారు. మొత్తానికి, సిబ్బంది నైతిక స్థైర్యాన్ని పెంపొందించడంతో పాటు, అగ్నివీరుల చేరికకు మార్గం సుగమం చేసే లక్ష్యంతో సీఆర్పీఎఫ్ ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తోంది.

## - ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి





- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశంనిర్వహించారు ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఎ.ఈ.ఆర్.ఓ.లు తమ పరిధి లోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన, అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని, అనర్హుల వివరాలు ఖచ్చితంగా ఉండకూడదని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 పరిష్కారం, నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించడం, ఓటర్ల నుండి సేకరించిన ధ్రువ పత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది

## నందిగామలో వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వరరావు భారీ ర్యాలీతో నామినేషన్

**జనసంద్రమైన నందిగామ వీధులు.. భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు**







**నందిగామ, అక్టోబర్ 17, 2026.** నందిగామ మున్సిపాలిటీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వరరావు భారీ ర్యాలీ మధ్య ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో నందిగామ వీధుల్లో సందడి నెలకొంది. భారీ ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి చేరుకున్న అభ్యర్థికి పార్టీ శ్రేణులు స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు,ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ హాజరై అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని అభ్యర్థికి సంఘీభావం ప్రకటించారు. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావడంతో నామినేషన్ కార్యక్రమం సందడిగా సాగింది. నందిగామ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఈ నామినేషన్ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

## యూపీ, ఉత్తరాఖండ్‌లో బీజేపీ వ్యూహం..

రానున్న ఉత్తరప్రదేశ్, ఉత్తరా ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచా రం. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ప్రస్తుత ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి నేతృత్వంలోనే పార్టీ ఎన్నికల బరిలోకి దిగాలని నిశ్చయించినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నిర్ణయం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వానికి, ఢిల్లీలోని కేంద్ర నాయకత్వానికి మధ్య సమన్వయ లోపం, విభేదాలు ఉన్నాయని ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ గత కొంతకాలంగా విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో, యోగి నాయకత్వంలోనే ఎన్నికలకు వెళ్లాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం ద్వారా, పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, ప్రస్తుత నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని బలమైన సంకేతాలను పంపినట్లయింది. 2017 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 403 స్థానాలకు గాను 300కు పైగా సీట్లు సాధించి బీజేపీ ప్రభంజనం సృష్టించగా, యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత 2022 ఎన్నికల్లోనూ 255 స్థానాలతో బీజేపీ తన అధికారాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఇటీవలి 2024 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో బీజేపీ ప్రదర్శన కొంత నిరాశపరిచింది. 2019లో 62 ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న పార్టీ, ఈసారి కేవలం 33 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల అనంతరం రాష్ట్ర నాయకత్వం మార్పుపై చర్చలు జరిగినప్పటికీ, అధిష్ఠానం మాత్రం యోగి వైపే మొగ్గు చూపడం గమనార్హం.